కర్నూలు | నంద్యాల

వార్త

29 అక్టోబరు, 2023 ఆదివారం పేజీలు 4

# వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి



**ఆదోనిటౌన్, అక్టోబర్28, ప్రభాతవార్త ;** వాల్మీకి మహర్షిని వాల్మీకులు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. శనివారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా 1వ వార్డు బోయగేరిలో వెలిసిన వాల్మీకి మహర్షి దేవాలయాన్ని పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సందర్శించారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయకమిటీ నిర్వాహకులు, వాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడారు. మహర్షి జీవన విధానాన్ని మార్చుకొని ముందుకెళ్లారని చెప్పారు. దశాబ్దాలుగా విద్య, అభ్యాసం లేక కులవృత్తి లేక వారి జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని భావించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులను గుర్తించారన్నారు. వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్చాలని, అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపడం జరిగిందన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం గ్రంథం ఎందరికో ఆదర్శంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణాధ్యక్షుడు దేవా, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు సింహం నాగేంద్ర, జైపాల్, లక్ష్మన్న, రామంజి, లక్ష్మినారాయణ, సుధాకర్, వెంకటేశులు, రాజు, హరిక్రిష్ణ, ఆంధ్రాలక్ష్మన్న, మల్లి, సురేష్, చిన్నఈరన్న, తాయన్న, జమీల్, షఫీ, రాముడు, శంకర్, కామప్ప, దస్తగిరి, మురళీకృష్ణ, శీను తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ప్రారంభమైన వజ్రోత్సవ వేడుకలు






**చదువులమ్మ వడిలో బాల్య మిత్రుల కోలాహలంకు కేరాఫ్.... శ్రీశైలం ప్రాజెక్టు హైస్కూల్. బాల్యతనంలో శ్రీశైలంప్రాజెక్టు హైస్కూల్‌లో విధ్యానభ్యసించి అయా రంగాలల్లో ఉన్నతా శిఖరాలను ఆదిరోహించిన పూర్వపు విధ్యార్థులందరు తాను చదువుకున్న పాఠశాలకు పెద్ద సంఖ్యాలో తరలివచ్చి చదువులమ్మ ఓడిలో ఓకరిని ఓకరు పలుకరించుకుంటూ తమ బాల్యతనం అంతా గుర్తు చేసుకుంటూ కోలాహలంగా సాగింది.**

**శ్రీశైల ంప్రాజెక్టు, అక్టోబర్28, ప్రభాతవార్త :** తాము చదువుకున్న పాఠశాలకు తరలివచ్చి వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొంటు తమ ఆనందానికి హద్దులు లేవనంతగా మురిసిపోతున్నారు. చిన్ననాటి చిలిపి చెష్టాలు గర్తు చేసుకుంటూ, తమకు విధ్యాబుద్ధులను నేర్పిన గురువులకు మనసారా నమస్కరిస్తూ, తాము బోదించిన విధ్యాతోనే తాము బావిబారత పౌరలము అయ్యామని గురువులను సత్కరించుకుంటూ తమలోని అనంద బాష్పాలను కలియగలి పారు. తాము చదువుకున్న ప్రాజెక్టు హైస్కూలు, ప్రభుత్వ వైధ్యశాల, శ్రీశైలం జలాశయం మూడు కేంద్రాలకు సంబందించిన 60 సంవత్సరాలు డైమైండ్ జూబ్లి వేడకలను జరుపుకుంటున్నామని మురిసిపోయారు. ఈక్రమంలోనే 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు శ్రీశైలంప్రాజెక్టు హైస్కూల్‌లో శనివారంనాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైయాయి. శ్రీశైలంప్రాజెక్టు వజ్రోత్సవ వేడకలకు స్పోసా చైర్మన్, సిబిఐ మాజి జెడి లక్ష్మినారాయణ వేడకల ఏర్పాట్లపై తమ బాల్య మిత్ర బృందంతో కలసి ఏర్పాట్లను పూర్తి చేసారు. తామ చదువుకున్న పాఠశాలకు తరలివచ్చే పూర్వ విధ్యార్థులందరికి అనువైన వాతవరణం ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యాంలోనే వజ్రోత్సవ వేడుకలకు పాల్గోనే వారందరికి ఓకే రకమైన డ్రస్‌కోడ్‌ను సూచించారు. శనివారంనాడు ప్రారంభ వేడకల్లో ముందుగా తాము బాల్యంలో ఉన్నప్పుడు పాఠశాల తరగతికి వేళ్లే ముందు క్రమశిక్షణతో కూడిన ప్రార్ధన గీతం అలపించినట్లుగానే వేడకలు ప్రారంభంకు ముందుగా ప్రార్ధన గీతం అలపించిన తదుపరి పూర్వ విధ్యార్థులందరు వేడుకల్లో పాల్గోన్నారు. తదుపరి సమావేశం స్టేజి వద్దకు చేరుకోని జ్యోతి ప్రజ్వలన చేసి పరిచయ కార్యక్రమంను చేసారు. ఈక్రమంలోనే ప్రభుత్వ ప్రాజెక్టు హైస్కూల్‌లో విధ్యాను బోదించిన గురువులను, శ్రీశైలంప్రాజెక్టు జలాశయం విశ్రాంత, ప్రస్తుత ఉద్యోగులను, కాలనీలో గల ఎలిమెంటరి స్కూల్స్‌లో విధ్యాను బోదించుచున్న గురువులను అందరిని వేడుకల్లో పాల్గోనే విధంగా సమీకరించారు. ఈ నేపధ్యాంలోనే వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి పాల్గోన్నారు. ఈక్రమంలోనే గురువులకు అందరికి సన్మాన సత్కరాలను చేసారు. తదుపరి శ్రీశైలంప్రాజెక్టు స్పోసా చైర మ్‌న్, సిబిఐ మాజి జెడి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇక్కడికి రావడాని ప్రదానమైన కారణం నేను కాదు మా స్పోసా కాదు ఆ శివయ్య, మా ఉపాధ్యయులు అని నేను ఇక్కడ మరియొక సారి తెలియజెయడం జరుగుతుందని అన్నారు. ఆ శివయ్య సమానత్వం నేర్పకపోతే ఇక్కడికి ఇంత మంది వచ్చేవారిమి కాదని ఈ గురువులు అరకమైన విధ్యను అందిచకపోతే ఈరోజు ఇంతపెద్ద సంఖ్యాలో వచ్చేవారిమి కాదన్నారు. కావున మనమందరం చేతులేత్తి నమస్కారం చేయాలని తెలిపారు. నాదేశం కరుణాంతారంగ నాదేశం సంస్కారగంగ అని భారతదేశం గురించి మాట్లాడితే దానిని అనువయించుకుంటూ నేను చిన్నమాట చెప్తుతానని నాప్రాంతం పాతళ గంగ నా నీజాయితీ పాతళగంగ నుంచి వచ్చింది కాబట్టి ఈ రోజు నీజాయితి పరులందరు ఈరోజు వేడుకల్లో పాల్గొనా న్న రన్నారు. నాప్రాంతం పాతళగంగ నాప్రాంతం శక్తి, ఆరోగ్యప్రదాత, మన డ్యాం నుండి వచ్చే విధ్యుత్ శక్తి, ఆరోగ్యప్రదాత అనేది మన హస్పటల్ వారు ఇచ్చేది, నాప్రాంతం మొక్షాన్ని ఇచ్చే ప్రాంతం, నా పాఠశాల జ్ఞాన ప్రదాత అని అన్నారు. మనకు ఈ ప్రాంతం శక్తిని, ఆరోగ్యం, జ్ఞానం ప్రసాదించిందని తెలియజేస్తు మనము ఇక్కడే అపకుండా ఈ శక్తి, ఈ జ్ఞానం, ఈ ఆరోగ్యంమును ఇక్కడే అపకుండా ఇది ప్రపంచ స్థాయికి తీసుకువెళదాం దానికి రా ష్టంతో ప్రారంబిద్దామని ఈ రోజు మీ అందరి ముందు ఒక వజ్రసంకల్పాన్ని తెలియజేస్తునాన్నరు. శ్రీశైలంప్రాజెక్టు పూర్వపు విథధ్యార్థుల అసోసేషియన్ అన్ని పూర్వ విద్యార్థుల అసోసేషియన్‌లకు ఒక ఆదర్శంగా ఉండాలని, మార్గదర్శనంగా ఉండాలని అని చెప్తూ ఈ రోజు ఒక వజ్ర సంకల్పం చెసుకుంటూ రాబోయే 60 సంవత్సరాలు ఇంకా రెట్టింపు ఉత్సహంతో మనమందరం పనిచేద్దామని పిలుపు నిచ్చారు. ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఎంతో మంది పాల్గోనడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా వరల్డ్‌బుక్ అఫ్ రికార్డు లండన్‌వారు శ్రీశైలంప్రాజెక్టు పూర్వపు విధ్యార్థుల అసోసేషియన్‌వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ వజ్రోత్సవ వేడుకల్లో శ్రీశైలం జలశయం ఎస్. ఈ పి. రామచంద్రమూర్తి, శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజు పూర్వ విధ్యార్థుల సంఘ అసోసేషియన్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామికి విరాళాల వెల్లువ

**- రూ.8.90లక్షల నగదు, కేజీ వెండి**



**బేతంచెర్ల, అక్టోబర్28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం విరాళాలు వెల్లువలా వచ్చి పడ్డాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి పలు రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా దర్శనం టిక్కెట్లు, ప్రసాద విక్రయాలు, కేశఖండన, ఇతర సేవ టిక్కెట్లు, లీజులు, వసతి గృహాల బాడుగలు, ఆలయ అభివృద్ధి విరాళాలతో కలిసి రూ. 8,90,681ల నగదు వచ్చినట్లు ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బి. సీతారామచంద్రుడులు తెలిపారు. ఇందులో ఆలయ అభివృద్ధి కోసం అవుకు గ్రామానికి చెందిన రామకృష్ణుడు లక్ష రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది. అలాగే హైదరాబాద్‌కు చెందిన అసిస్టెంట్ సెక్రటరీ మద్దిలేటి కేజీ బరువు గల వెండి హారతులను స్వామివారికి సమర్పించినట్లు వారు తెలిపారు. అలాగే నంద్యాలకు చెందిన శ్రీధర్ అగర్‌బత్తి ట్రేడర్స్, షాప్ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం మంచినీటికి వినియోగిచేందుకు ట్యాంకును తయారు చేయించి విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. దాతలచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వామిఅమ్మవార్ల జ్ఞాపికలను, శేషవస్త్రాలను అందజేసినట్లు ఈవో, చైర్మన్‌లు తెలిపారు. అనంతరం చంద్రగ్రహణం కారణంగా సాయంకాలం 4.30గంటలకు వేదపండితులు, అర్చకులు స్వామివారి ఆలయాన్ని మూసివేయడం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున శాస్రోక్తంగా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించిన తరువాత భక్తులకు స్వామివారి దర్శనాలకు అనుమతించడం జరుగుతుందని వారు తెలిపారు.

## వాల్మీకి మహర్షి బావితరాలకు ఆదర్శనీయుడు

**:- కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్**



**కర్నూలు రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** వాల్మీకి మహర్షి బావితరాలకు ఆదర్శనీయుడని కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ భవన్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాల్మీకి మహర్షి జయంతోత్సవానికి ముఖ్యఅతిథిగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్‌కుమార్ హాజరయ్యారు. అలాగే కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై రామయ్య, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్పొరేటర్ శ్వేతరెడ్డి, ఎల్లమ్మబోర్డు ట్రస్టు చైర్మన్ బేతం కృష్ణుడు, అరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ గౌతం, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ హిందూ లోకానికి ఆదికవి మొదటి కావ్యాన్ని రచించి ఒక మంచి జీవన విధానాన్ని ఎలాం ఉండాలో తెలియజేసిన గొప్ప వ్యక్తి మహర్షి వాల్మీకి అన్నారు. వాల్మీకి మహర్షి అన్నదమ్ములు, తల్లిదండ్రులు, భార్య భర్తలు ఎలా ఉండాలి..ఎలా జీవించాలి..అనే జీవన విధానాలను తెలిపిన మహానీయుడు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఇక్కడికి వచ్చిన ప్రజలందరికి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహర్షి సమాజానికి మంచి సందేశం ఇచ్చిన వ్యక్తి వాల్మీకి మహర్షి అన్నారు.

## అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.20 కోట్లు మంజూరు

**-ఎంపీ పోచా, జిల్లాకలెక్టరు**




**నంద్యాల విద్య, అక్టోబరు 28, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా నూనెపల్లె కేంద్రం వద్ద రైల్వేట్రాక్‌కు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గుంటూరు రైల్వేశాఖ డిఆర్ఎం ఎం రామకృష్ణ ఉత్తర్వులు నం. జిఎన్‌టి/డబ్ల్యు287/ఎల్‌సి/జనరల్/డిఆర్‌జి మేరకు నిధులు రూ. 3.20 కోట్లు మంజూరు చేసినట్లు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టరు డా. జి మనజీర్ జిలాని సమూన్‌లు తెలిపారు. ఈవిషయం నంద్యాల రైల్వేస్టేషన్ మేనేజరు వెంకటాద్రి దొరస్వామి ధృవీకరి ంచారు. డిఆర్ఎం రామకృష్ణ జారీచేసిన ఉత్త ర్వుల మేరకు నంద్యాల-నూనెపల్లె రైల్వేట్రాక్ వద్ద రహదారి కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ, జిల్లా కలెక్టరుకు ప్రజలు అనేక సార్లు వినతిపత్రాలు అందజేశారు. ఈమేరకు వీరు రైల్వేశాఖ ఉన్నతాధికారులకు లెటర్లు రాశారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి నంద్యాలకు డి ఆర్ఎం వచ్చినప్పుడు స్వయంగా వినతిపత్రాన్ని అందజేశారు. వినతుల మేరకు రైల్వేశాఖ అండర్‌బ్రిడ్జి మంజూరు చేయడం హార్షదాయక మని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినప్పటికి అందులో నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈబ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టేందుకు వెంటనే చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**



**చాగలమర్రి, అక్టోబర్28, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని జ్ఞానాపురం, శెట్టివీడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపిపి వీరభద్రుడు, జెడ్పీటీసీ లక్ష్మిదేవి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్య క్షులు దస్తగిరి, ఎంపిడివో మహబూబ్ దౌలా, డీటీ విజయ్‌కుమార్, ఎంఈవో అనురాధ, ఏఈలు షాజహాన్, షఫుల్లా, కొండారెడ్డి, ఏవో రంగనేతాజీ, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ, వెలుగు ఏపీఎం నాగమ్మ, ఏపీవో నిర్మలా, కార్యదర్శి స్వప్న, నాయకులు గణేష్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, నీటి సంఘం అధ్య క్షులు శేషు రమేష్, సర్పంచ్ గోవిందయ్య, సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, పుల్లన్న, చంటి, మహబూబ్ బాషా, చిన్నబికారి, ఓబులేసు, పెద్దరాముడు, బాల దస్తగిరి, మధుసూదన్‌రెడ్డి, మదార్‌సాహెబ్, జమాల్, సర్పంచ్ బంగారు షరీఫ్, లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, సల్మాన్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, ఆయాశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు దారిచూపండి...



- రెండు కి.మీ పొలాల్లో శవాన్ని మోయాల్సిందే
- కబ్జాకు గురయిన 3.54 ఎకరముల స్మశాన భూమి
- పట్టించుకోని అధికారులు

**చెట్నహళ్ళి(మంత్రాలయం), అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు దారిచూపాలని గ్రామస్తులు శనివారం ప్రభుతా వ్నని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన జంగం వీరేష్‌గౌడ్ అనే యువకుడు శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. అయితే శనివారం ఈయువకుడి అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామంనుండి స్మశాన వాటికకు వెళ్ళాలంటే సుమారు రెండు కి.మీ దూరం ఉంది. స్మశాన వాటికకు వెళ్ళాలంటే సరియైన దారిలేదు. రెండు కి.మీ పొలాలు దాటివెళ్ళాలిసిందే. యువకుడి అంత్యక్రియలు నిర్వహించడానికి వచ్చిన బంధువులు, కుటంబ సభ్యులు స్మశాన వాటికకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. యువకుడి శవాన్ని గోనెసంచిలో పెట్టుకొని ముళ్ళకంపలు, పొలాల్లో నడిచి వెళ్ళారు. ఈ స్మశానానికి చెందిన భూమి సుమారు 3.54 ఎకరములు కబ్జాకు గురికావడంతో స్మశానానికి దారిలేకుండా చిన చిన్న పొలాల గట్లపై ఇబ్బందులు పడుతూ శవాన్ని మోసుకొని వెళ్ళాలిసిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు వినతిపత్రం ఇచ్చినా భూసర్వేచేసి తూతూమంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు స్పందించి స్మశానానికి దారిచూపాలని లేదా స్మశానానికి ప్రత్యేకంగా రెండు ఎకరముల స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోలంలో ఆగిన రైతు గుండె



**కొత్తపల్లి, అక్టోబర్28, ప్రభాతవార్త ;** పోలంలోనే గుండేపోటుకు గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నగుమ్మడాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నగుమ్మడాపురం గ్రామానికి చెందిన ఈశ్వరయ్య(64) శనివారం తాను సాగుచేసిన మినుము పంటకు మందు పిచికారి చేసేందుకు ఓ కూలీని తీసుకోని వెళ్లారు. కూలీ మనిషి మందు పిచికారి చేస్తుండగా బావిలో నుంచి నీరు తీసుకరావటానికి వెళ్లిన ఈశ్వరయ్య ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో అనుమానంతో కూలీ మనిషి బావి వద్దకు వెళ్లి చూసే సమాయానికే గుండేపోటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఐదు మంది కుమార్తెలు ఉన్నారు.

మనం రక్తదానం చేస్తే రక్తబిందువు మరోకరికి ప్రాణం పోస్తే

## అమృతబిందు అవుతుంది...

**- 220 మంది రక్తదానం - జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు అక్టోబరు 28న నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహించే పోలీసులు, సిబ్బంది, పౌరులు, విద్యార్థులు కలిసి 220 మందికి పైగా రక్తదానం చేశారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అభినందించి పండ్లు, ఫ్రూట్‌జ్యూస్ అందజేశారు. సమాజసేవకు గుర్తుగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాటాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారోత్సవాలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో ప్రభుత్వ ఆసుపత్రి 30 శాతం తలసెమియా వ్యాధితో బాధపడుతున్నవారికి ఉచితంగా రక్తం అందిస్తుంటారన్నారు. తలసెమియా వ్యాధిగ్రస్థులకు శరీరంలో ఎర్రరక్తకణాల సంఖ్యను పెంచడానికి ప్రతి 15 రోజుల నుంచి 7 రోజుల కోకసారి తప్పనిసరిగా రక్తం ఎక్కిస్తుండాలన్నారు. మనదేశంలో రక్తపు నిల్వల కొరత ఉందని మనం దానంచేసే ప్రతిఒక్కరక్తపు మరోకరికి ప్రాణం పోసే అమృతబిందువుగా ఉంటుందన్నారు. రక్తదానం చేయండి ప్రాణపాయస్థితిలో ఉన్నవారికి ప్రాణం పోయండని ఎస్పీ పిలుపునిచ్చారు. రక్తదానం విషయంలో అపోహాలు పడవద్దు ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరు రక్తదానం చేయడం మంచిదన్నారు. రక్తదానం తరుచు ఇవ్వడం వల్ల క్యాన్సర్ ముప్పు తప్పుతుందన్నారు.



2లో

## మనం రక్తదానం చేస్తే .. మరోకరికి ప్రాణం పోస్తే అమృతబిందు అవుతుంది...



(మొదటి పేజీ తరువాయి) సంవత్సరంలో ఒకసారి రక్తం ఇస్తే గుండెపోటు ముప్పు 80 శాతం తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఎఆర్ డిఎస్పీ రంగముని, నంద్యాల సబ్‌డివిజన్ సిఐలు దస్తగిరిబాబు, ప్రభాకర్‌రెడ్డి, పాణ్యం సిఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐలు, ఆర్ఐఎస్ఐలు, ఇండియన్‌రెడ్ క్రాస్ నంద్యాల చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ మారుతి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి అడుగుజాడల్లో యువత నడవాలి

**ఆస్పరి,అక్టోబరు 28,ప్రభాతవార్త :** వాల్మీకి మహర్షిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు,మండల కన్వీనర్ పెద్దయ్య,టిడిపి మాజీ మండల కన్వీనర్ తిమ్మన్నలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ సిఈఓ అశోక్‌నాయుడు ఆద్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. రామాయణం స్పూర్తితో ప్రతిఒక్కరు మానవత విలువలు పెంపొందించుకోవాలన్నారు. రామకావ్యం వెలుగుల్లో మానవాళి సుభిక్షంగా ఉండాలని వారు కోరారు. వాల్మీకులు సంక్షేమం,అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. వాల్మీకుల ఎస్టి రిజర్వేషన్ చిరకాల కోరికను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో వాల్మీకి జయంతిని పురస్కరించుకుని శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన ఆద్వర్యంలో వాల్మీకులంతా కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. హలిగేరలో వాల్మీకి నాయకులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్,చిన్నాయప్ప,రాజ్‌కుమార్, రామకృష్ణ,శ్రీరాములు,నాగన్న,బిణిగేరి వాల్మీకులు భీమన్న,వెంకటేష్,చిన్నరెడ్డి,తిక్కయ్య,శ్రీనివాసులు ,సోమన్న, హలిగేర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్శి జయంతి

**బండిఆత్మకూరు,అక్టోబరు 28,ప్రభాతవార్త:** మండలంలోని ఏ కోడూరు గ్రామంలో శనివారం రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వాల్మీకి సోదరులు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు విఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అదికవి మహర్షి వాల్మీకి బోధనలు నేటి సమాజానికి మార్గనిర్దేశనం చేస్తాయన్నారు. ప్రతియేట వాల్మీకి మహర్షి జయంతిని గ్రామస్థులందరం కలిసి ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో తలారి శ్రీనివాసులు, విఆర్వో చిన్న వెంకటేశ్వర్లు, మహానంది, నాగరాజు, మద్దిలేటి, మౌలాలి, గిరిధర్, వెంకటేశ్వర్లు, శివ వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడిన ఇంజనీర్ అసిస్టెంట్ మృతి



**వెల్దుర్తి,అక్టోబర్28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవర్ధనగిరి సచివాలయం-1లో ఇంజనీర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.చిన్నరాజు శుక్రవారం విధులు పూర్తయ్యాక తన స్వగ్రామమైన ఉలిందకొండకు మోటర్‌బైక్‌పై బయలుదేరగా బొమ్మిరెడ్డిపల్లి గ్రామసమీపంలో ఐచర్‌వాహనం ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.అయితే చిన్నరాజు(31)కోలుకోలేక శనివారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.ఉలిందకొండకు చెందిన సోమన్న,సూర్యకాంతమ్మల మొదటి సంతానం అయిన ఇతనిని వారు కష్టపడి చదివించారు.ఇంజనీర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం వచ్చినందుకు వారు చాలా సంతోషపడ్డారు.వారి సంతోషం కాస్తా దుఃఖం అవుతుందని వారు అనుకోలేదు.ఇలా హఠాత్తుగా రోడ్డుప్రమాదంలో తమ కుమారున్ని మృత్యువు తీసుకెళ్తుందని ఊహించని వారి రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.ఇతనికి ఇంకా పెళ్లి కాలేదు.ఈ విషయం తెలుసుకున్న సచివాలయం ఉద్యోగులు కర్నూలు ప్రభుత్వఆసుపత్రికి వెళ్లి అతని మృతదేహాన్ని చూసి రోజు తమతో మాట్లాడుతూ వచ్చిపోయే అతను ఇలా అర్థాంతరంగా తనువు చాలించడాన్ని వారు తట్టుకోలేకపోయారు.అతని కుటుంబసభ్యులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆదివారం ఉలిందకొండలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యుల ద్వారా తెలిసింది.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**గడివేముల, అక్టోబర్28, ప్రభాతవార్త ;** మండలంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలను శనివారంనాడు ఎంఈఓ విమలవసుంధరాదేవి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తరగతి గదులను, క్యాంపస్ అంతా చెక్ చేసి తరగతి గదుల్లో విద్యార్థుల దగ్గరకు వెళ్లి విద్యార్థులను వివిధ రకాల ప్రశ్నలు వేసి, ఉపాధ్యాయుడు ఏ విధంగా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈఏఎస్ పరీక్షల గురించి మా పాఠశాలలోని విద్యార్థులకు ఎంఈఓ మార్గదర్శనం చేశారు. బోధించే విధానం, తరగతి గదులను, క్యాంపస్ అంతా పరిశీలించి, పాఠశాలలో అన్ని వసతులు, తరగతి గదులు అన్ని బాగున్నాయని పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావుతో ఎంఈఓ అన్నారు. ఎంఈఓ వెంట పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, ఏఓ యంబియన్ రాఘవేంద్రరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నిజం గెలవాలని కొవ్వొత్తుల ప్రదర్శన



**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 28,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులతో అరెస్టుచేసి జైలు ఉంచడాన్ని నిరసిస్తు టిడిపి మహిళా నాయకురాళ్లు అందరు కలిసి నిజం గెలవాలి అని శనివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నారా భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టీజి భరత్ అదేశాల మేరకు కర్నూలు టిడిపి అబ్జర్వర్ శ్రీనివాసమూర్తి అధ్వర్యంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజుయాదవ్, రామాంజనేయులు, అబ్బాస్, రవి సమక్షంలో మహిళలు స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ బి సంజీవలక్ష్మీ, నగర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ,చిన్నమ్మ,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి, మున్ని,విజయలక్ష్మీ, సౌభాగ్యలక్ష్మీ,మంగమ్మ, శాంతమ్మ, కృష్ణవేణిలు నారా భువనేశ్వరికి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు నిజం గెలవాలని నినాదాలు చేస్తు స్లోగాన్స్ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు నిప్పు నిప్పుకు చెదలు పట్టవు ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పేర్కొన్నారు. ఒక విజన్ వున్న వ్యక్తికి ఇలాంటి స్థితి తెచ్చిన వైసీపీ ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో చరమగీతం పాడుదామని గట్టిగా చెప్పారు. జగన్ ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అయాతబీ, సుజాత, ఖాదర్‌బీ,లలితమ్మ, సంధ్య, ఉమాశ్రీ, సురేఖ, లీలావతిబాయి, గీత, స్వర్ణలత, దీపిక, విజయరాగి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల ఆరాధ్యదైవం వాల్మీకి మహర్షి

:- చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి

**ఆలూరు,అక్టోబరు 28,ప్రభాతవార్త :** వాల్మీకుల ఆరాధ్యదైవం వాల్మీకి మహర్షి అని చిప్పగిరి జడ్‌పిటిసి,పంచాయతీ రాజ్ వింగ్ అండ్ జోనల్ కర్నూలు,నంద్యాల జిల్లాల అధ్యక్షులు విరుపాక్షి అన్నారు. శనివారం పట్టణంలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆద్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ మానవుల జీవితానికి దిక్సూచి అన్నారు. భార్యభర్తలు,అన్నదమ్ములు,తల్లిదండ్రుల అనుబంధం గురించి రామాయణంలో ఎంతగానో వివరించారన్నారు. అలాగే వాల్మీకి సోదరులందరు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలి



**ఆదోని,అక్టోబరు 28,ప్రభాతవార్త :** నవంబరు 3న స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జరిగే ఉద్యోగ మేళను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో ఉద్యోగ మేళ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ది మరియు శిక్షణ శాఖ,ఏపి ప్రభుత్వం వారి ఆద్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు ఉద్యోగ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగ మేళలో ప్రముఖ కంపెనీలు నవభారత్ ఫర్టిలైజర్స్,అమర్‌రాజా బ్యాటరీస్,ఆగ్రోస్టీల్స్ తదితర కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్‌మేళాకి హాజరయ్యే అభ్యర్థులు పది,ఇంటర్,డిగ్రీ, పిజి,ఐటిఐ,డిప్లమా,ఎంబిఏ,బిటెక్ చదివిన వారు,18సం॥ల నుండి 35సం॥లలోపు వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులందరికి రూ.10వేల నుండి రూ.25వేల వరకు జీతం ఉంటుందన్నారు. కావున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మధుసూదన్, జిల్లా నైపుణ్యాభివృద్ది అధికారి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యం

**హొళగుంద,అక్టోబరు 28,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కోగిలతోట సర్పంచ్ బోయ గురుపాదమ్మ,వైసిపి సీనియర్ నాయకులు శేషప్ప,మాజీ సర్పంచ్ వెంకటేష్,ఎంపిపి తనయుడు ఈసా,జెసిఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున,పంచాయతీ కార్యదర్శి రంగస్వామి,సర్పంచ్ తనయుడు నాగప్పలు అన్నారు. శనివారం మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా వైద్యులను ఇంటి వద్దకే పంపి ఉచిత పరీక్షలు చేసి మందులు అందచేయడం జరుగుతుందన్నారు. తీవ్ర అనారోగ్యంగా ఉన్న వారిని ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం,మందులు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. అలాగే ప్రతిఒక్కరు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్త వహించాలని ఏదైన చిన్న సమస్య ఉంటే అందుబాటులో ఉన్న ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 5మంది వైద్యులతో 7రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు న్యూటన్,బిందు మాధవి,సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు,వాలంటరీలు,అంగన్‌వాడీలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషంగా ఉండాలి

**ఆలూరు,అక్టోబరు 28,ప్రభాతవార్త :** దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషంగా ఉండాలని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందచేశారు. అనంతరం కురువ సంఘం నాయకులు ఎల్లార్తి ఎస్‌కె గిరి,ముద్దటమాగి కురువ గర్జప్ప,నెరణికి రవిస్వామి,మఠం మహేష్‌లు ఆమెకు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు గత వారం రోజుల నుండి అంగరంగ వైభవంగా జరిగాయన్నారు. ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు వేసుకున్న పంటలు లాభసాటిగా రావాలని ఆమె స్వామి వారికి పూజలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్లలో ఘనంగా వాల్మీకి జయంతి

**దేవనకొండ,అక్టోబరు 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో శనివారం వాల్మీకి గుడి నందు వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ ఆది కవి వాల్మీకి మహర్షి పేరు రత్నాకరుడు అని రామాయణం రచించి ఈ దేశానికి కుటుంబం అంటే ఏమిటి,అన్నదమ్ముల అనుబంధం,భార్యభర్తల అనుబంధం,తల్లిదండ్రులను గౌరవించడం లాంటి మంచి సందేశాన్ని దేశానికి ఇవ్వడం చాలా గర్వకారణమని అన్నారు. వాల్మీకి మహర్షి అందరివాడు అని వాల్మీకి మహర్షిని కులమతాలకు అతీతంగా పూజిస్తున్నారని ఆయన సూచించిన బాటలో వాల్మీకులంతా తమ పిల్లలను మంచిగా చదివించి ఎలాంటి ఘర్షణకు వెళ్లకుండ శాంతియుత మార్గంలో జీవించి పదిమందికి ఆదర్శంగా ఉండాలన్నారు. అలాగే వాల్మీకుల చిరకాల కోరిక అయినటువంటి ఎస్టి రిజర్వేషన్ పునరుద్దరణ కొరకు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపిందని కేంద్రప్రభుత్వం వెంటనే వాల్మీకుల ఎస్టి రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి వాల్మీకులకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు చింతమాను మద్దిలేటి,దివాకర్ నాయుడు,ఎల్లబోయే సుంకన్న,తలారి చింపిరిరన్న,గొర్ల సుంకన్న,సురేంద్ర నాయుడు,సుధాకర్,పుల్లయ్య,రాజు, మల్లికార్జున,వీరేంద్ర,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**నందికొట్కూరు,అక్టోబర్ 28,ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆత్మకూరు డి.యస్పీ.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రక్తదానం చేయడమంటే ఒక ప్రాణాన్ని నిబెట్టడమేనని, సి.ఐ.లు యువత మరియు పోలీసులు, మిడుతూరు మండల వైకాపా జడ్పీటిసి యుగంధర్‌రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలితో పాటు పలువురు రక్తదానం చేయడం హర్షణీయమని డియస్పీ తెలిపారు. దాదాపు వంద మంది రక్తదానం చేశారు. వారందరికి డియస్పీ సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ. జి.ప్రకాష్‌కుమార్, రూరల్ సిఐ ఓ.విజయబాస్కర్, ఎస్సైలు ఎన్.వి.రమణ, వెంకటసుబ్బయ్య, ఓబులేష్, మారుతిశంకర్,నాగార్జున, ఇండియన్ రెడ్‌క్రాస్ సిబ్బంది, ఆర్.ఎం.పి.డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బనగానపల్లెలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం - మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

**బనగానపల్లె రూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఆదివారం ఉదయం 9 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి శనివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విస్తృతస్థాయి సమావేశంలో భాగంగా భవిష్యత్ కార్యాచరణ పై బాబుతో నేను మరియు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడం పట్ల టీడీపీ నాయకులకు మరియు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.కావునా నియోజకవర్గంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,బూత్ లెవల్ ఇన్‌చార్జ్‌లు,యూనిట్ ఇన్‌చార్జ్‌లు,కుటుంబ సాధికారిక సారధులు,నాయకులు,కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతిఒక్కరు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి కోరారు.

## ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి : ఎమ్మెల్యే



**వత్తికొండ,అక్టోబరు 28,ప్రభాతవార్త :** ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని సచివాలయం-6 పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలపై ప్రజల వద్ద ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఉచితంగా మందులు అందచేస్తున్నారన్నారు. తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఉన్న వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం,మందులతో పాటు కోలుకునే వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఆరోగ్య సమస్యలున్నవారు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ సర్పంచ్ సోమశేఖర్,మైనార్టీ డైరెక్టర్ టిఎండి హుస్సేన్,మండల కన్వీనర్ నాగరాజు,పాలభాష,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు వరంలాంటిది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**బనగానపల్లె, అక్టోబర్28,ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఒక అద్భుతమైన కార్యక్రమమని,ఇది పేదలకు వరంలాంటిదని బనగానపల్లె మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సన్నల జనార్దన్‌రెడ్డి అన్నారు.ఎంపిడివో శివరామయ్య,డాక్టర్ శివశంకరుడు, ఎంపిపి మానసవీణ,సన్నల జనార్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని పసుపల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సన్నల జనార్ధన్‌రెడ్డి,ఎంపిపి మానసవీణలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం వైఎస్సార్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వారన్నారు.ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకుని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెళ్లి ఇంటింటికి వెళ్లి షుగర్,బీపీ,కడుపునొప్పి,దీర్ఘకాలిక వ్యాధులు హెర్నియా,గుండె సంబంధిత వ్యాధుల,క్యాన్సర్ సంబంధిత వ్యాధులు,చిన్న పిల్లలకు సంక్రమించే వ్యాధుల గురించి,గర్భిణీ స్త్రీలు అందరిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపించి ఉచితంగా చికిత్స,ఉచితంగా మందులు,ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని వారన్నారు.ఈ వైద్య శిబిరంలో 1648మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు,గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,డాక్టర్లు సోహేల్,రాఘవేంద్రారెడ్డి,జగదీశ్వరరెడ్డి,పంచాయతీ సెక్రటరీ ఎస్.వి.సుబ్బమ్మ,పి.లిఖిత,సర్పంచ్ మోహన్‌బాబు,లక్ష్మిబాయి,ఎంపిటిసి మహేశ్వరి,మూలారెడ్డి,శంకర్‌నాయక్,నాగలింగప్ప,కుళాయి, చిన్నరాజుపాలెం పాపన్న,సచివాయ సిబ్బంది,టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది,ఆశావర్కర్లు, వలంటీర్లు,108సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని ప్రజలు కలిసి మెలిసి జీవించాలి

:-డిఎస్‌పి సీతారామయ్య

**బూదూరు(మంత్రాలయం),అక్టోబర్ 28,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కలిసి మెలిసి జీవించాలని డిఎస్‌పి సీతారామయ్య అన్నారు.శనివారం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.బాల్య వివాహాలు చేయడం చాలా నేరమన్నారు.గ్రామాల్లో ఎవరు కూడా గొడవల జోలికి వెళ్ళకుండా అందరూ ఐక్యమత్యంగా ఉండాలని తెలిపారు.ప్రజలు తమ పొలాలకు వెళ్ళిన సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం వివిధ అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,మాజీ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

**కొత్తపల్లి,అక్టోబర్ 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివపురం, ముసలిమడుగు, ఎర్రమఠం, పాతమాడుగుల, కపిలేశ్వర , ఎదురుపాడు గ్రామాలలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ పూజా కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు వెంకటరాముడు, లాయర్ గౌరశ్వర్‌నాయుడు, రమణ, రామక్రిష్ణ మాట్లాడుతు వాల్మీకులందరు వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని, తమ పిల్లలను కూడా బగా చదివించుకోవాలని, చదువుతోనే మన జీవితాలలో మార్పులు వస్తుందని, మహర్షి యొక్క జీవిత విశేషాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

**చెట్నిహళ్ళి(మంత్రాలయం),అక్టోబర్ 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నిహళ్ళి గ్రామానికి చెందిన మంచాలమ్మ పూజారి వీరేష్ గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి వైఎస్ఆర్ బీమాలో సభ్యుడిగా ఉన్నందున మృతి చెందిన వ్యక్తికి ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేసింది.ఎంఎల్ఏ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంలో భాగంగా రూ.10,000 నగదును శేఖర్‌స్వామి చేతులమీదుగా అందజేశారు.మిగిలిన నగదు నామినీ ఖతాలో జమ అవుతుందని పేర్కొన్నారు.వీరివెంట ఎంపిటిసి రామాంజినేయులు,మాజీ సర్పంచ్ అల్లింగప్ప,నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## వై.యస్.ఆర్.భీమా రూ.10 వేలు ఆర్థిక సహాయం

**వెలుగోడు,అక్టోబర్ 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జమ్మినగర్ తాండాకు చెందిన పాత్లోత్ బాలునాయక్ గుండెపోటుతో చికిత్స పొందుతు శనివారం మృతి చెందాడు.ఈ విషయం తెలిసిన వెంటనే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ వేల్పుల జైపాల్, మండల ఉపధ్యాక్షుడు కొడావత్‌శంకర్‌నాయక్‌లు మృతదేహాన్ని సంధర్శించి వై.యస్.ఆర్. భీమా తక్షణ సహాయం కింద రూ.10వేలు నగదును మృతుని కుమారుడు వాలెంటీర్ పాత్లోత్ బాలునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీప్రసన్న, నాగరజునాయక్, లక్ష్మినాయక్, శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ రజాక్ ఆరోగ్యస్థితిగతులపై పరామార్శించిన ఎంఎల్‌ఏ శిల్పా



**ఆత్మకూరు అక్టోబర్28,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి అన్ని విదాలుగా సహాయకుడిగా పనిచేస్తున్న వైఎస్సార్ వీరా అభిమాని మైనార్టీ యువ నాయకుడు నవాబ్ తండ్రి షేక్.అబ్దుల్ రజాక్ ఆనారోగ్యంతో గుండెకు సంబందించిన శస్త్రచికిత్స చేయించుకున్న విషయాని ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి దృష్టికి వెల్లడంతో శనివారం పట్టణంలోని సాయిబాబనగర్ కాలనీలో నవాబ్ కుటుంబాని పరామార్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శిల్పా మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ఎప్పుడు అండగా ఉంటానని వివరించారు. వైఎస్సార్‌సిపి పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోని పార్టీ కోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లావేలాల ఉంటాయని అబ్దుల్ రజాక్ కుటుంబానికి భరోసా కల్పించారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న రజాక్ మెరుగైన వైద్య సేవలు అందించే విదంగా సహాయ సహాకారాలు ఉంటాయని సూచించారు. ఈయన వెంటా 16వ వార్డు కౌన్సిలరు కురుపాటి విజయ్‌చౌదరి, పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, సింగిల్ విండో చైర్మన్ సురేష్, 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి గోరంట్ల మాదవ్ దిష్టిబొమ్మదగ్ధం - మాజీ హాజ్‌కమిటి చైర్మన్

**ఆత్మకూరు అక్టోబర్28,ప్రభాతవార్త:** అవినీతి మచ్చలేని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వాఖ్యాలు చేసిన వైసిపి ఎంపి గోరంట్ల మాదవ్‌పై పార్లమెంట్ స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ హాజ్‌కమిటి చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్ర బాబు హత్యకు కుట్ర జరుగుతుందని ద్వజమెత్తారు. 50 రోజులు న్యాయాని జైలులో నిర్బందించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. అవినీతి అక్రమాల పేరుతో అక్రమ అరెస్టులు చేసి జైలు గోడలో కుర్చోపెట్టి 50 రోజులు పూర్తికావచ్చిన్నప్పటికి ఎటువంటి రుజువు లేన్నప్పటికి ఎందుకు నిర్బందించారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును హత్య చేసేందుకే జగన్ పరిపాలన కొనసాగుతుందని అగ్రహాం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపి గోరంట్ల మాదవ్ అనుచిత వాఖ్యాలు చేయడం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. సంక్షేమం పేరుతో రూ.10లక్షల కోట్లు అప్పు చేయడం జరిగిందని, జగన్ చర్యల వలన రాష్ట్రం దివాల తీసే పరిస్థితి వచ్చిందన్నారు.

అనంతరం ఎంపి గోరంట్ల మాదవ్ దిష్టి బొమ్మను కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై మోమిన్ ముస్తాఫ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు చస్తాడని అనుచిత వాఖ్యాలు చేసిన గోరంట్ల మాదవ్‌పై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంపి స్థాయిలో ఉండి విలువలు లేని నాయకుడిగా చలమాణి అవుతూ కామపిశాచి అని తెలిపారు. గతంలో ఒక మహిళ వేదిస్తు ఏవిదంగా కామక్రీడలు చేశారో దేశం అంతా చూశారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గౌస్‌మాలిక్, జాకీర్ హుసేన్, షేక్షావలి, సలాం, యూసుప్, నబిసా, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్28,ప్రభాతవార్త:** విజయవాడ కనదుర్గమ్మ అమ్మవారిని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.అలాగే నియోజకవర్గంలో అందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.పూజల అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు పొంది అమ్మవారి తీర్థప్రసాదాలను వేదపండితులు అందజేశారు.

## నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఆదోనిలీగల్, అక్టోబర్28, ప్రభాతవార్త ;** ఆదోని మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లావిద్యాశాఖ అధికారి (డీఈఓ) రంగారెడ్డికి శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ నాడు-నేడు పనులు పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాడు-నేడు పనులు నాణ్యత పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాడు-నేడు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విడుదల చేయాలన్నారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, శశిధర్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో వాల్మీకి మహర్షి జయంతి

**పత్తికొండ,అక్టోబరు 28,ప్రభాతవార్త :** పట్టణంలోని గ్రంధాలయంలో శనివారం గ్రంధాలయ అధికారి రామ్‌కుమార్ ఆద్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండ్రోపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసీంసాహెబ్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వాళన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృత ఆదికవి అని రామాయణ మహాకావ్యాన్ని రచించి ప్రపంచానికి చాటిచెప్పిన జ్ఞాన నిధి అన్నారు. వాల్మీకి గొప్ప ఖగోళ వేత్త అని చాలామందికి తెలియదని అశ్విని మాసంలో పూర్ణిమ రోజున వాల్మీకి జయంతి జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు కార్తీ,సురేంద్ర,శ్రీనివాసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు

**మిడుతూరు, అక్టోబర్28, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరు, చింతలపల్లి గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా రెండు గ్రామాల్లో దేవాలయాల్లో కొలువైన వాల్మీకి మహర్షి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం రెండు గ్రామాల్లో వాహనం, పల్లకిలలో కొలువైన వాల్మీకి విగ్రహ చిత్రపటాలకు పూలమాలలు వేసి బోయ వీధుల నుంచి మొదలైన ఊరేగింపు గ్రామమంతా కలియ తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

